DD9 వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, డిసెంబర్ 05, 2025

## అభివృద్ధే మా ధ్యేయం ప్రజాసేవే మా లక్ష్యం

- కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల సమగ్ర అభివృద్ధి
- కరకగూడెం మండలంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

3 లో





8 లో

## భద్రాచలం హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు

- నాసిరకం ఆహారంపై ఫుడ్ సేఫ్టీ అధికారుల కొరడా
- ముక్కోటి ఉత్సవాల వేళ అప్రమత్తత
- 47 కేజీల ఆహార పదార్థాలు సీజ్, నోటీసులు జారీ



# అడవి అస్తమయం!

### అధికారుల అజాగ్రత్తే కారణమా?





- పచ్చని పరిరక్షణ పేరుతో పాపాల పరంపర
- కాంట్రాక్టర్ల కత్తెర.. వందేళ్ల వృక్షాల కెరటం
- లంచాల మాయలో.. అభయారణ్యం అపాయంలో..
- ప్లాంటేషన్ పాతాళం.. పర్యావరణం ప్రమాదంలో..
- వన్యప్రాణి విలపం.. రోడ్ల కోసం అడవి ఝులకం!
- పిసిసిఎఫ్ మౌనం.. అక్రమాలకు మహా వరం!



2 లో

**మణుగూరు , డీడీ9 వార్త :**

అరణ్యంలో నెమ్మదిగా మొదలైన అడవి అస్తమయం ఇప్పుడు భయంకరంగా విస్తరించిందన్న ఆరోపణలు ప్రజల్లో కలకలం సృష్టిస్తున్నాయి. వందేళ్ల వృక్షాలు కాసేపులో నేల మట్టయ్యేలా కాంట్రాక్టర్ల కత్తెర ఆగకుండా ఊగుతుందన్న వాదనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. పచ్చని పరిరక్షణ పేరుతో కొనసాగుతున్న పనుల్లో పాపాల పరంపర వెలుగు చూస్తోందని స్థానికుల గళం గగనమంటుతోంది. రోడ్ల నిర్మాణం అనే సాకుతో అభయారణ్యాన్ని చీల్చే అక్రమాలకు అధికారుల చేతులు కలిపారా అన్న ప్రశ్నలు పెరుగుతున్నాయి. లంచాల మాయలో అడవి సంరక్షణ వ్యవస్థ కూలిపోగా, వన్యప్రాణుల కేకలు గాలిలోనే చిక్కుకుపోతున్నాయనేది నిపుణుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్లాంటేషన్ పూర్తిగా పాతాళంలో పడిపోయి, పర్యావరణం ప్రాణాల పైనే భారం పడుతోందని ప్రజలు వాదిస్తున్నారు. ఫైళ్లలో పచ్చదనం, నేలపై ఎండిన నేల, ఈ వ్యత్యాసం వెనుక అధికార యంత్రాంగం మౌనం వివాదాలను మరింత బలపరుస్తోంది. పిసిసిఎఫ్ స్థాయి అధికారుల నిశ్శబ్దం అక్రమాలకు ఆమోద ముద్రగా ప్రజలు అర్థం చేసుకోవడం పరిస్థితి ఎంత దిగజారిందో చెప్పుతోంది. మణుగూరులో జరుగుతున్న ఈ దందా కేవలం అడవుల గుక్కిట్లో ముగియదు, నీటి వనరులు, వాతావరణం, వర్షపాత వ్యవస్థ అంతా దాని దెబ్బకు బలహీనపడుతుందనే స్పష్టమైన భయం వ్యాపిస్తోంది. ప్రజలు ప్రశ్నలు వేస్తున్నారు. అడవి విలపిస్తుంటే ఈ మౌనం ఎందుకు? ఈ నాశనానికి ముగింపు ఎప్పుడు? బాధ్యులు ఎవరైనా ఉన్నారా? అరణ్యాన్ని ఆపవలసిన చేతులే అరణ్యాన్ని అస్తమయం వైపు నెడుతుంటే, దీనికో సమాధానం కోరటమే ప్రజలకు మిగిలిన చివరి మార్గమయ్యింది.

## భద్రాచలం పంచాయతీ పోరులో 'రీల్స్' హడావుడి

- సర్పంచ్ పీఠం కోసం త్రిముఖ పోరు షురూ
- కొత్త పుంతలు తొక్కుతున్న ప్రచార జోరు
- సర్పంచ్ పీఠం కోసం దూకుడు పెంచిన కాంగ్రెస్, బీఆర్ఎస్-బీజేపీ కూటముల హోరాహోరీ ప్రచారం
- సోషల్ మీడియా 'రీల్స్'తో యువతను ఆకర్షిస్తున్న అభ్యర్థులు
- సోషల్ మీడియా రీల్స్‌తో దూసుకుపోతున్న నేతలు
- సోషల్ మీడియాలో హల్చల్
- ఎనిమిదేళ్ల విరామం తర్వాత ఎన్నికలు

12 లో







దాదాపు ఎనిమిది సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీకి ఎన్నికలు జరుగుతుండటంతో స్థానికంగా రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. గతంలో మున్సిపాలిటీపై హైకోర్టులో కేసు ఉన్నందున రాష్ట్రవ్యాప్తంగా స్థానిక ఎన్నికలు జరిగినా ఇక్కడ జరగలేదు. 2013లో ఎన్నికైన పాలకవర్గం పదవీకాలం 2018లోనే ముగిసింది. దాదాపు 8 సంవత్సరాల తరువాత తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో సర్పంచ్ పీఠం కోసం రసవత్తరమైన పంచాయతీ పోరు తెరపైకి వచ్చింది.

- భద్రాచలం, (డిడి9 వార్త)

## ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం

- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.
- పంచాయతీ ఎన్నికలపై ఎన్నికల కమీషనర్ వీడియో



5 లో

## రాజీ మార్గమే రాజ మార్గం

- జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి
- న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్

3 లో











# అడవి అస్తమయం!

## అధికారుల అజాగ్రత్తే కారణమా?

- పచ్చని పరిరక్షణ పేరుతో పాపాల పరంపర
- కాంట్రాక్టర్ల కత్తెర.. వందేళ్ల వృక్షాల కెరటం
- లంచాల మాయలో.. అభయారణ్యం అపాయంలో..
- ప్లాంటేషన్ పాతాళం.. పర్యావరణం ప్రమాదంలో..
- వన్యప్రాణి విలపం.. రోడ్ల కోసం అడవి ఝులకం!
- పిసిసిఎఫ్ మౌనం.. అక్రమాలకు మహా వరం!

**మణుగూరు , డీడీ9 వార్త :** మణుగూరు అరణ్యాల్లో మారుమ్రోగుతున్న నిశ్శబ్దం ఇప్పుడు ఒక భయానక గర్జనలా మారింది. అడవిని కాపాడాల్సిన వారు స్వయంగా అడవి అస్తమయానికి మార్గం వేస్తున్నారన్న ఆరోపణలు ప్రజలలో ఆగ్రహాగ్నిని రగిలిస్తున్నాయి. శతాబ్దాలుగా నిలిచిన వృక్షాలను కాంట్రాక్టర్ల కోసం కూల్చేసిన దృశ్యాలు ప్రజల కళ్లముందే దహనమవుతున్నాయి. పచ్చని పరిరక్షణ పేరుతో జరిగేది పరిరక్షణ కాదు, పాపాల పరంపర అని స్థానికులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ప్లాంటేషన్ పనులన్నీ పాతాళంలో పడి పర్యావరణం చివరి శ్వాసలు అనుభవిస్తున్నట్లు కనిపిస్తోంది. రోడ్ల కోసం అడవిని చీల్చి చెండాడిన తీరు వన్యప్రాణుల మనుగడను ప్రశ్నార్థకంగా మార్చింది. నక్కలు, జింకలు, కుందేళ్లు తమ సహజ వాతావరణాన్ని కోల్పోయి బతుకు బండిని లాగాల్సిన స్థితికి చేరుకుంటే ఆ దుస్థితికి బాధ్యులు ఎవరు అన్న ప్రశ్న ప్రతి ఒకరిలో మారుమ్రోగుతోంది. లంచాల లయలో నడిచే అభయారణ్యం పరిరక్షణ వ్యవస్థ ఇప్పుడు ప్రజల నమ్మకాన్ని పూర్తిగా కోల్పోయినట్టు స్పష్టమవుతోంది. అడవి నరుక్కునే ప్రతి కిలోమీటర్‌కు ఒక ధర ఖరారై ఉంటుందని వాదనలు వినిపిస్తున్నాయి. అయిన అధికారుల వైపు చూస్తే మాత్రం నిశ్శబ్దం తప్ప మరేం కనిపించదు. పిసిసిఎఫ్ స్థాయి వరకు మౌనం అలుముకున్న నేపథ్యంలో, ఈ అక్రమాలకు అడ్డుకట్ట ఎవరు వేయాలన్న ప్రశ్న రాజకీయాలను దాటి ప్రజాస్వామ్యపు గుండెకావలి గా నిలుస్తోంది. పాలనా వ్యవస్థ ఎదురుగా నిలబడి అడవులు విలపిస్తున్నా, పరిష్కారం దొరకని దిశగా సాగుతోంది. ప్రకృతి నాశనాన్ని కళ్లారా చూసి కూడా చర్యలు తీసుకోకపోవడం ప్రజాస్వామ్యానికి, చట్టానికి, పర్యావరణానికి పెద్ద ప్రమాదమని పర్యావరణ కార్యకర్తలు హెచ్చరిస్తున్నారు. శాసనం రాసింది అడవిని రక్షించడానికి, అదే శాసనాన్ని ఉల్లంఘించే వారికి రక్షణ కవచంలా మారితే రేపటి తరాలకు మిగిలేది బూడిద మాత్రమే. ప్రభుత్వ శాఖల పేరుతో జరుగుతున్న ఈ దందాల్లో ఎవరి వేలిముద్రలు ఉన్నాయో ప్రజలు తెలుసుకుంటున్నారు. కానీ అధికారుల మౌనం అనుమానాలకు కారణమవుతోంది. అరణ్యాన్ని అమ్మేసుకునే దాహం పెరిగితే ఒక రోజు అది మనుగడను మింగేస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వనాలు చనిపోతే వానలు తగ్గుతాయి, వానలు తగ్గితే జీవం ఎండిపోతుంది అది శాస్త్రం. కానీ ఇక్కడ నడుస్తున్నది షార్ట్‌కట్ దందాల శాస్త్రం. రాత్రికి రాత్రే అడ్డదారులు, పగలే లారీల పరుగు, మధ్యాహ్నం ప్లాంటేషన్ నాశనం..ఇదే మణుగూరు అడవుల్లోని కొత్త వాస్తవం. ప్రభుత్వానికి నివేదికలు పంపినా, ప్రజలు మొర పెట్టినా పరిణామం మారక పోవడం వ్యవస్థ ఎక్కడ దెబ్బతిందో స్పష్టంగా తెలియజేస్తోంది.

### గిరిజన గూడెంలకు రహదారి లేదు... ఇసుక మాఫియాకు వివిపి మార్గమా?

మణుగూరు పరిసర ప్రాంత గిరిజన గ్రామలైన బుగ్గ, ఖమ్మం తోగు, రేగులగండి గిరిజన ప్రజలు దశాబ్దాలుగా రహదారి కోసం పోరాడు తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు పోతున్నా ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అడవి భూమి... అనుమతులు రావు అని ఒకే మాట. గిరిజనులకు ప్రాథమిక హక్కులైన రవాణా, ఆరోగ్య సేవలకే అడవి చట్టాలను గోడలా నిలబెట్టిన అధికారులు, ఆశ్చర్యకరంగా రిజర్వ్ ఫారెస్ట్ లో దూసుకెళ్తున్న ఇసుక లారీలకు మాత్రం మార్గం సాఫీ చేశారు. అడవి రక్షణ పేరుతో గిరిజనుల అభివృద్ధిని అడ్డుకునే అధికారులే.. ఇసుక రవాణా కోసం అడవి లోపల కొత్త కొత్త మార్గాలు కట్ చేయడాన్ని కళ్లుమూసి చూస్తుండటం స్థానికులకు కడుపుమంటగా మారింది. గిరిజన పిల్లలు స్కూల్‌కు నడుస్తూ కుంటిపడినా అనుమతి లేదు. పెద్దలు ఆసుపత్రి దారి పట్టినా మోకాలినడక తప్ప మార్గం లేదు. కానీ ఇసుక లారీ గంటనక గర్జిస్తే, అసలు అడవికే మార్గం మాయమవుతోంది. జిల్లా కలెక్టర్ గిరిజన గ్రామాల రహదారి ఫైల్‌ను కదిలించలేక పోయిన, ఇసుక క్వారీల రవాణా కోసం రిజర్వ్ ఫారెస్ట్ నుంచి లారీలకు ప్రత్యేక రహదారి అందుబాటులోకి రావడం, ఇది పరిపాలనా వైఫల్యమా? లేక అధికార, మాఫియా కుమ్మక్కా? అడవి మార్గం గిరిజనులకు మూతపడుతుంది. ఇసుక మాఫియాకు మాత్రం బంగారు గేట్లు తెరుచుకుంటాయ. సమాధానం ఎవరిదీ? ప్రశ్న ప్రజలది నిశ్శబ్దం అధికారులది.!



# అభివృద్ధి మా ధ్యేయం-ప్రజాసేవే మా లక్ష్యం..

- **కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల సమగ్ర అభివృద్ధి..**
- **కరకగూడెం మండలంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు..**

**పినపాక /కరకగూడెం, డిసెంబర్ 4 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోని పలు గ్రామపంచాయతీల లో గ్రామపంచాయతీ స్థానిక ఎన్నికల నేపథ్యంలో పర్యటిస్తున్న పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ. పాయం వెంకటేశ్వర్లు పర్యటించినరు.. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మమేకమై మాట్లాడి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు అలాగే గ్రామస్థాయి సమస్యల పరిష్కారం పై ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు... వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల నమ్మకం అని, అభివృద్ధి ద్యేయంగా ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో ముఖ్య మంత్రివర్యులు గౌ. శ్రీ.. రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో గ్రామాలు సమగ్ర అభివృద్ధి చెందుతాయన్నారు.. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ & వార్డు మెంబర్ అభ్యర్థులను వారికి కేటాయించిన గుర్తులపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించుకొని గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు.. గ్రామాల అభివృద్ధి, పారదర్శక పాలన, గృహ నిర్మాణాలు, శుద్ధి నీటి సదుపాయం రోడ్లుడ్రైనేజీ వంటి కీలక సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరించనున్నట్లు హామీ ఇచ్చారు... ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు డాక్టర్. చందా సంతోష్ కుమార్ , మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ , మండల నాయకులు ఎర్ర సురేష్, కునుసోత్ సాగర్ , సీనియర్ నాయకులు ఎట్టి నర్సయ్య , కార్యకర్తలు మహిళలు యువకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు...







# సిపిఐ(ఎం) బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

**దుమ్ముగూడెం( DD 9 వార్త 4 డిసెంబర్ 2025)**

మండల కార్యదర్శి కారం పుల్లయ్య గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఎం బలపరిచిన అభ్యర్థులను ఆదరించి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య కోరారు. ఈరోజు సర్పంచ్ అభ్యర్థులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సిపిఎం బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాభివృద్ధి ద్యేయంగా పని చేస్తామని ఆయన అన్నారు. స్థానిక సమస్యలపై నిరంతరం పోరాటం చేసే పార్టీ సిపిఎం పార్టీ అని ఆయన అన్నారు. నీతి, నిజాయితీ గల సిపిఎం పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య,సరియం కోటేశ్వరావు, సర్పంచ్ అభ్యర్థులు సరియం రాజమ్మ, కల్లూరు దేవి, మీడియం జయ,తుర్రం నవీన్, కొమరం శాంతమ్మ, కొరసా లింగరాజు, బాడిస వెంకటేష్, కంగాల ప్రసాద్, సోడి సమ్మక్క, సోందే రమాదేవి, ఉబ్బా రాంబాబు, సోడి శ్రీను, గుడ్ల రాంబాబు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో ఎవరిది 'దీమా'... వారిదే




**స్థానిక సంస్థ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మండలంలో రాజకీయ పటాలన్నీ కదలికల్లో నిమగ్నమయ్యాయి. ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్‌తో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా తమ బలాన్ని చాటుకునేందుకు ముమ్మరంగా కృషి చేస్తున్నారు. ప్రతి గ్రామం, ప్రతి వర్డ్‌లో అభ్యర్థులు ప్రచారంలో దూసుకెళ్లి తమ వైపు ప్రజాభిప్రాయాన్ని మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నారు**

**పినపాక, డిసెంబర్ 4 .( డి డి 9 వార్త)**

కరకగూడెం మండలంలో స్థానిక సంస్థ ఎన్నికలు దరిచేరుతున్న వేళ మండలంలోరాజకీయ వేడి గరిష్టస్థాయికి చేరుకుంది. పంచాయతీ నుంచి మండల పరిషత్ వరకు ప్రతి స్థానంలో పోటీ తీవ్రంగా మారింది. ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్‌తో పాటు బీజేపీ, స్వతంత్ర అభ్యర్థులు కూడా రంగంలోకి దిగడంతో ప్రతీ వర్డ్‌లో ఎన్నికల రేసు ఆసక్తికరంగా మారింది. ఎవరి బలం ఎలా ఉందో, ఎవరి ప్రభావం ఎంత ఉందో తెలీని పరిస్థితుల్లో ప్రజల తీర్పే కీలకంగా మారనుంది. అభ్యర్థులు ఓటర్లను ఆకట్టుకునేందుకు ఇంటింటికీ తిరిగి, తమ సేవలు, తమ భవిష్యత్ పథకాలు, తామిచ్చే హామీలను వివరించడంలో బిజీగా ఉన్నారు. ప్రత్యేకంగా గ్రామ స్థాయిలో ప్రజలతో నిత్యం మమేకమైన, వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి కృషి చేసిన నాయకులకే ప్రజల్లో మరింత ఆదరణ కనిపిస్తోంది. గడిచిన అయిదేళ్లలో చేసిన పనులు, గ్రామాభివృద్ధి, ప్రజల మధ్య నమ్మకం—ఇవి ఈసారి గెలుపుఓటములను నిర్ణయించే ప్రధాన అంశాలుగా నిలుస్తున్నాయి. స్వతంత్ర అభ్యర్థులు కూడా తమ స్థానిక బలం, కుటుంబ ప్రభావం, గ్రామంలో ఉన్న అనుబంధాలతో బరిలో నిలబడుతూ ప్రధాన పార్టీల అభ్యర్థులకు పోటీ ఇస్తున్నారు. కొన్నిచోట్ల స్వతంత్రులకే పెరుగుతున్న ఆదరణ పెద్ద పార్టీలను ఆలోచనలో పడేస్తోంది. ప్రజలు అభ్యర్థుల వ్యక్తిత్వం, సేవాభావం, గ్రామ సమస్యలపై పట్టుదల, అందుబాటులో ఉండే తీరు — ఇవన్నింటినీ తూకం వేసి నిర్ణయం తీసుకుంటున్నారు. ఎన్నికల వేడి రోజుకో దశకు చేరుకుంటున్న వేళ, "ఎవరిది దీమా... వారిదే విజయం" అన్న మాట గ్రామాల్లో వినిపిస్తోంది. ప్రజల ముందున్న అభ్యర్థులు ఎంత నమ్మకంగా, ఎంత ధైర్యంగా, ఎంత సేవా భావంతో నిలబడతారో అదే వారి గెలుపుకు మూలం కానుంది. చివరికి ప్రజల తీర్పే పరమం. ప్రజలు ఎవరికి అవకాశం ఇస్తారో, వారిదే ఈ స్థానిక ఎన్నికల్లో గెలుపు పతాకం ఎగరనున్నది వేసి చూడాలి.

# రాజీ మార్గము.. రాజా మార్గము

- **జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి**
- **న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, డీడీ9 వార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్ట్ లో డిసెంబర్ 21 వ తారీకున జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. కాబట్టి మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని రాజీ చేసుకోవచ్చని అన్నారు. కక్షిదారులు తమ కేసులను రాజీమార్గంలోపరిష్కరించుకోవడం వలన సమయం, డబ్బు అదా అవుతుందని అన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారం కొరకై ఈ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున అత్యధిక కేసులను పరిష్కరించడం కోసం పోలీసు అధికారులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. ఇందులో యాక్సిడెంట్ కేసులు, సివిల్ కేసులు, చీటింగ్ కేసులు, చిట్ పన్డ్ కేసులు, భూతగాదాలు కు సంబంధించిన కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్నచిన్న దొంగతనం కేసులు ట్రాఫిక్ చాలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, కుటుంబ తగాదాలు, బ్యాంకు లావాదేవీల కేసులు, టెలిఫోన్ బకాయిల కేసులు, కొట్టుకున్న కేసులు, సైబర్ క్రైమ్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



# గుర్తులు కేటాయించడంతో స్పీడందుకున్న ప్రచారం..



- **ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో తలమునకలైన అభ్యర్థులు..**

**మణుగూరు.డిసెంబర్4, (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తొలి విడత పోలింగ్ జరగనున్న స్థానాల అభ్యర్థులకు ఎన్నికల గుర్తులను కేటాయించడంతో గురువారం ఉదయం నుండే అభ్యర్థులు తమ ప్రచారాన్ని మొదలుపెట్టారు. తొలి విడత పోలింగ్ ఈనెల 11 వ తేదీ ఉదయం 7 గంటలకు ప్రారంభం కానుండడంతో అభ్యర్థులు గ్రామాల్లో వాడ, వాడలా తిరుగుతూ.. ఓటర్లను ప్రసన్నం చేసుకుంటూ.. తమ ప్రచారాన్ని స్పీడప్ చేస్తున్నారు. ఓటర్ జాబితా చేత పట్టుకుని గడప, గడపా తిరుగుతూ ఓటును అభ్యర్థిస్తున్నారు.

# లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి...

**మణుగూరు.డిసెంబర్4 (డి డి 9వార్త)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో ఈనెల 21వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎమ్.రాజేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. లోక్ అదాలత్ లో తమ కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకోవడంతో విలువైన సమయం మరియు డబ్బు ఆదా అవుతాయని వారు పేర్కొన్నారు. రాజీకి సిద్ధంగా ఉన్న కక్షి దారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# ఆర్జీ–1 ఏరియాలో నాన్ ఆప్టెడ్ క్వార్టర్ కౌన్సెలింగ్ పూర్తిస్థాయిలో నిర్వహణ

- **79 దరఖాస్తుల్లో 22 మంది ఆప్ట్ చేసినట్లు సింగరేణి యాజమాన్యం ప్రకటించింది**

**పెద్దపల్లి బ్యూరో, డిసెంబర్ 04 (డిడి9 వార్త):**

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్.సి.సి.ఎల్) ఆర్జీ-1 ఏరియాలో నాన్ ఆప్టెడ్ క్వార్టర్ల కౌన్సెలింగ్ (04122025) రోజు ఆర్.సి.ఓ.ఏ క్లబ్‌లో నిర్వహించబడింది. మొత్తం 79 దరఖాస్తులు స్వీకరించగా, వారిలో 22 మంది క్వార్టర్లు ఆప్ట్ చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎస్.ఓ టు జి.ఎం చంద్రశేఖర్, గుర్తింపు యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, ఏ.ఎస్.ఓ వీరా రెడ్డి, పర్సనల్ డిపార్ట్మెంట్ యాక్టింగ్ ఇంచార్జి డి.వై పి.ఎమ్ వేణు, డిప్యూటీ బ్రాంచ్ సెక్రటరీ రంగు శ్రీనివాస్, ఎస్.అర్. పి.ఓ ఫిరోజ్ ఖాన్ తదితరులు హాజరయ్యారు.



# ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా రోశయ్య సేవలు చిరస్మరణీయం

- **జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా పనిచేసిన కొణిజేటి రోశయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.

గురువారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఇతర అధికారులతో కలిసి హాజరై రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక మంత్రిగా ఎన్నో సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేసి రాష్ట్రాన్ని వినూత్న సంస్కరణలతో అభివృద్ధి చేశారని తెలిపారు.

అనంతరం తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా పని చేసి విశిష్ట సేవలు అందించారని తెలిపారు. రాజకీయాలలో స్వచ్ఛమైన వ్యక్తిగా గుర్తింపు పొందారని, రోశయ్య వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. మహనీయుల ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు.



ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ రాజ్ కుమార్, పర్యవేక్షకులు మహేష్ బాబు, మంజుల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా రోశయ్య సేవలు చిరస్మరణీయం

**ములుగు జిల్లా .డిసెంబర్4 (డి డి 9వార్త)**

రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా పనిచేసిన కొణిజేటి రోశయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని మంత్రి సీతక్క గారు అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రోశయ్య గారి వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క గారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక మంత్రిగా ఎన్నో సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేసి రాష్ట్రాన్ని వినూత్న సంస్కరణలతో అభివృద్ధి చేశారని తెలిపారు. అనంతరం తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా పని చేసి విశిష్ట సేవలు అందించారని తెలిపారు. రాజకీయాలలో స్వచ్ఛమైన వ్యక్తిగా గుర్తింపు పొందారని, రోశయ్య వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. మహనీయుల ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు.





# చెరుకూరులో గర్భవతుల ఆరోగ్య పరీక్షలు

**వాజేడు, డిసెంబర్ 4 (డీడీ9 వార్త):**

పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చెరుకూరు గ్రామంలో ఈరోజు మాతా-శిశు సంచార వైద్యురాలు డాక్టర్ యోసిత ఆధ్వర్యంలో గర్భవతులు, బాలింతలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ యోసిత మాట్లాడుతూ, “జన్మనిచ్చే తల్లి, జన్మించే శిశువు చనిపోకుండా ఆరోగ్య రక్షణ అందుకోవాలి” అని తెలిపారు. శీతాకాలంలో గర్భవతులు, చిన్నపిల్లలు, వృద్ధులకు ఆరోగ్య సమస్యలు రావడం సాధారణమని, కావున తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. చిన్నపిల్లలను వేడి కోసం పొడి బట్టల్లో చుట్టి ఉంచాలని సూచించారు. పరీక్షల సమయంలో రక్తహీనత ఉన్నవారిని గుర్తించి, బచ్చలకూర, పాలకూర, ఖర్జూరం, ఎండు ద్రాక్ష, మునగకాయ, ములగ ఆకులు వంటి రక్తం పెంచే ఆహారాలను తీసుకోవాలని వైద్యులు తెలియజేశారు. ఇద్దరు జ్వర బాధితులను గుర్తించగా, వారికి మలేరియా నిర్ధారణ కాలేదని తెలిపారు. మిగతా వారికి చిరు వ్యాధులకు చికిత్స అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యోసితతో పాటు నర్సింగ్ ఆఫీసర్ అనూష, ఏఎన్ఎం రాజ్యలక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారిశుధ్ద్యంపై సమర్థ పర్యవేక్షణకు వార్డు అధికారులకు సూచనలు

- **శీతాకాలం దృష్ట్యా పని వేళల మార్పు—పన్నులు, నాణ్యతా తనిఖీలు, పరిశుభ్రతపై సూచనలు**

**పెద్దపల్లి బ్యూరో, డిసెంబర్ 04 (డిడి9 వార్త):**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో పారిశుధ్ద్య నిర్వహణపై వార్డు అధికారులు మరింత సమర్థవంతంగా పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), మున్సిపల్ కమిషనర్ జె. అరుణశ్రీ తెలిపారు. గురువారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శీతాకాలం చలి తీవ్రత కారణంగా పారిశుధ్ద్య సిబ్బంది పని వేళలను సవరించినట్లు పేర్కొన్నారు. ఉదయం 6 నుండి 11 గంటల వరకు మొదటి షిఫ్టు, మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు రెండో షిఫ్టులో సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఆస్తి పన్నుతో పాటు నల్లా బిల్లులను కూడా ఇకపై వార్డు అధికారులు ఆన్‌లైన్‌లోనే వసూలు చేయాలని ఆదేశించారు. ఇంజినీరింగ్ పనుల నాణ్యత, భవన నిర్మాణ అనుమతులను క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సిన అవసరాన్ని ఆమె స్పష్టం చేశారు. పన్ను మధింపు చేయని లేదా అసంబద్ధంగా పన్నులు విధించబడిన కట్టడాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని సూచించారు.



# శ్వామియే శరణం అయ్యప్ప' నినాదాలతో, ఇరుముడి

- **లక్ష్మీదేవి ఆలయం లో అయ్యప్ప స్వాములు ఇరుముడి, ప్రత్యేక పూజలు..**



**కరకగూడెం. డిసెంబర్ 4 (డి డి9 వార్త)**

మండల కేంద్రంలోని కరకగూడెం లక్ష్మీదేవి గుడి వద్ద శబరిమాల యాత్రకు బయలుదేరనున్న అయ్యప్ప భక్తుల ఇరుముడి కార్యక్రమం. గుమ్మడ వెల్లి శ్రీను గురుస్వామి, గుమ్మడవెల్లి కృష్ణ గురుస్వామి, ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మొత్తం 21 మంది శబరి యాత్రికులు పరిపూర్ణ భక్తిస్ఫూర్తితో ఇరుముడి కట్టించుకుని. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, అర్చనాలు, సంకల్పాలు నిర్వహించగా, అర్చకులు శాస్త్రోక్తంగా కార్యక్రమాన్ని ముందుకు నడిపారు. 'శ్వామియే శరణం అయ్యప్ప' నినాదాలతో భక్తులు గుడి పరిసరాలను మార్మోగించారు. కార్యక్రమంలో యాత్రికులు ముందుగా గణపతి పూజ, మాలధారణ తర్వాత ఇరుముడి కట్టింపు జరిపించుకున్నారు. యాత్రికులకు దేవస్థాన కమిటీ, సభ్యులు అన్నివిధాలా సహకరించారు. గ్రామ పెద్దలు, స్థానికులు యాత్రికులకు శుభాకాంక్షలు తెలుపుతూ శబరి యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకోవాలని ఆశీర్వదించారు...ఆలయ ప్రాంగణంలో భజనలు, హారతులు నిర్వహించడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పిల్లల నుంచి పెద్దల వరకు చాలామంది ఈ కార్యక్రమానికి హాజరై భక్తితో ముగ్ధులయ్యారు. శబరి యాత్ర ప్రారంభం కావడంతో మండలమంతా పండుగ వాతావరణం నెలకొందనని తెలిపారు... కార్యక్రమంలో పాల్గొన్న స్వాములు నందిగామ ప్రసాద్ గురు స్వామి, కమలాకర్ గురుస్వామి, సోయం గురు స్వామి, మరియు అయ్యప్ప స్వాములు అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు...

# కట్టు సురేష్ భవాని ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం


**డిడి9వార్త /రామగుండం డిసెంబర్ 4:**

ఈరోజు స్థానిక శివాజీ నగర్ పోచమ్మ గుడి వద్ద శ్రీ భవాని దీక్ష సేవాసమితి గురు స్వామి కట్ట సురేష్ భవాని ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాల నుండి ప్రతి పౌర్ణమి సందర్భంగా స్థానిక చౌరస్తా పోచమ్మ గుడి ఆవరణలో నిరుపేదలకు వృద్ధులకు అన్న ప్రసాద వితరణ నిరాటంకంగా జరుగుతోంది ఈ పౌర్ణమి సందర్భంగా మూడో సంవత్సరం పూర్తయి నాలుగు సంవత్సరాలకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ సంవత్సరం కూడా ఎలాంటి లోటు లేకుండా భక్తుల సహకారంతో నిర్వహించే విధంగా అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాము ఈ కార్యక్రమాన్ని ఆదర్శంగా తీసుకొని మన పారిశ్రామిక ప్రాంతంలోని యువతరం ముందుకు వచ్చి ఆధ్యాత్మికవైత వైపు వెళ్తూ సమాజ సేవలో ముందుండి ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు చేయాల్సిందిగా కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో భవాని భక్తులు పెద్దపెల్లి రామస్వామి గడ్డం రఘుపతి గూడెపు రమేష్ ఎర్రోజు రఘు వరన్ గొరిగే సమ్మయ్య చెవుల శ్రీనివాస్ తాళ్లపల్లి రవి మరియు మహిళా భక్తులు పాల్గొన్నారు.




# ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం

- **జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**
- **పంచాయతీ ఎన్నికలపై ఎన్నికల కమీషనర్ వీడియో**




**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

పంచాయతీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క ఎన్నికల సిబ్బందికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. పంచాయతీ ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల కమీషనర్ ఐ. రాణి కుముదిని నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావు తో కలిసి పాల్గొన్నారు. పంచాయతీ ఎన్నికల ఫలితాల ప్రకటన నియమాలు, ఏకగ్రీవ స్థానాలలో ఉప సర్పంచ్ ఎన్నిక, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు, నామినేషన్ల పై వచ్చే ఫిర్యాదులు, తదితర అంశాల పట్ల ఎన్నికల కమిషనర్ రివ్యూ నిర్వహించి వార్డు సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నికైన చోట ఉప సర్పంచ్ ఎన్నికలకు చర్యలు తీసుకోవాలని, ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ పోస్టులకు సంబంధించి ఫలితాలు నిబంధనల ప్రకారం ప్రకటించాలని అన్నారు. అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పంచాయతీ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి తప్పని సరిగా అర్హులకు పోస్టల్ బ్యాలెట్ అందించాలని, ప్రతి గ్రామం, మండలాల వారీగా వివరాలు సేకరించి సంబంధిత రిటర్నింగ్ అధికారులు పోస్టల్ బ్యాలెట్ జారీ చేసేలా చూడాలని అన్నారు. మొదటి విడత పోలింగ్ జరిగే గ్రామాల్లో ఓటు హక్కు ఉండి ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బంది డిసెంబర్ 8 నాడు, రెండవ విడత వారికి 12 నాడు, మూడవ విడత వారికి 15 నాడు ఫెసిలిటేషన్ కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేలా ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ , సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల వద్ద మైక్రో అబ్జర్వర్ నియామకం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డి పి ఓ శ్రీధర్, పాల్గొన్నారు.



# జిల్లా న్యాయమూర్తిని కలిసిన ఎస్పీ

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా ఎస్ పి గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత అధికారిక మర్యాదపూర్వక సమావేశాలలో భాగంగా ములుగు జిల్లా పోలీస్ అధికారి సుధీర్ రామనాథ్ కేకాన్ ములుగు జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి ఎస్ విపి సూర్య చంద్ర కళ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మర్యాదపూర్వక సమావేశంలో జిల్లా న్యాయవ్యవస్థ మరియు పోలీస్ శాఖల మధ్య సమన్వయం, కేసుల త్వరితగతిన పరిష్కారానికి అవసరమైన సహకారం వంటి అంశాలపై పరస్పరంగా చర్చించారు. జిల్లా శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయడంలో పరస్పర సహకారం కొనసాగుతుందని ఎస్ పి పేర్కొన్నారు. సెషన్స్ జడ్జి శ్రీమతి సూర్య చంద్ర కళ కొత్త ఎస్పీ కి శుభాకాంక్షలు తెలియజేశారు. న్యాయవ్యవస్థ-పోలీస్ వ్యవస్థల మధ్య సమన్వయం ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు దోహదపడుతుందని తెలిపారు.

# కన్నాయిగూడెం ఆసుపత్రిని పరిశీలించిన డీఎంహెచ్ఓ

- **-సిబ్బందిపై సమయపాలన సేవా నాణ్యత )పై కఠిన హెచ్చరిక...**

**కన్నాయిగూడెం, డిసెంబర్ 4.డిడ్9వార్త :**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. గోపాల్ రావు గురువారం సందర్శించి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, నిర్లక్ష్యం ప్రదర్శించిన పక్షంలో శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. విధుల కోసం డ్యూటీ రోస్టర్ను కచ్చితంగా అమలు చేయాలని, రికార్డులు రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు 100 శాతం అమలు చేయాలని సూచించారు. ఆనంతరం మందుల గది, ఐపి వార్డులను పరిశీలించి రోగుల ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లు డా. పవన్ కుమార్, డా. శ్రీకాంత్, పీఎచ్సే వైద్యాధికారి డా. మధుకర్, డా. గిరిబాబు, హెల్త్ ఎడ్యుకేటర్ సుజాత, సూపర్వైజర్ రమణకుమారి, పురుషమహిళా హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.







## హైదర్‌నగర్ సెవెన్ హిల్స్ దేవాలయంలో కన్నె స్వాములతో మహా పడి పూజ

**శేరిలింగం పల్లి, డిసెంబర్ 4 (డిడి9 వార్త):**

హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని సెవెన్ హిల్స్ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో కన్నె స్వాములతో మహా పడి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలను అందుకున్నారు. కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా అయ్యప్ప భక్తులకు అన్న సంతర్పణ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ గత 44 రోజులుగా నిరంతరంగా అయ్యప్ప భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించామని, అత్యంత ఆధ్యాత్మికతతో ఈ రోజు కన్నె స్వాములతో కలిసి మహా పడి పూజలో పాల్గొనడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. భక్తుల సేవే నిజమైన పూజ అని అభిప్రాయపడ్డారు. మియాపూర్ కార్పొరేటర్ శ్రీకాంత్, సంఖ్య హాస్పిటల్స్ ఎండీ శ్రీ భరత్, అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## ఎన్సీసీ శిబిరంలో మేజిక్ రాజా సందడి

- **ఇంద్రజాలం, మాట్లాడే బొమ్మతో విద్యార్థులకు వినోదం**

**పెద్దపల్లి బ్యూరో, డిసెంబర్ 04 (డిడి9 వార్త):**

కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ కాలేజీలో పది రోజుల పాటు జరిగిన ఎన్సీసీ శిక్షణా శిబిరం బుధవారం ముగిసింది. ముగింపు కార్యక్రమంలో మేజిక్ రాజా బృందం ప్రదర్శించిన ఇంద్రజాలం, మాట్లాడే బొమ్మ వినోదం క్యాడెట్లను అలరించింది. యతిరాజ్, మల్లేశం చేసిన మేజిక్ ప్రదర్శనలు, మేజిక్ రాజా చెప్పించిన వినోద జోక్స్ క్యాడెట్లను నవ్వుల్లో ముంచాయి. క్యాడెట్లు అలసటను మరచిపోయేలా చేసిన ఈ ప్రదర్శనలను ఎన్సీసీ అధికారులు అభినందించారు. అనంతరం క్యాడెట్ల నృత్యాలు కార్యక్రమాన్ని మరింత ఆకట్టుకున్నాయి.




# బీఎస్పీ గెలుపు.. తథ్యం మార్పు

- **ఖద్దరు బట్టల కరెన్సీ రాజకీయాలను ఓడించండి**
- **సర్వ సమానత్వం గల పరిపాలన అందిచగల బీఎస్పీ కి అధికారం ఇవ్వండి**
- **శ్రీమతి గుర్రాల దుర్గ భవాని గారి గెలుపు - చర్ల మేజర్ పంచాయితీ అభివృద్ధికి మలుపు**
- **ఆశీర్వదించి అవకాశం ఇవ్వండి అన్ని హామీలను అమలు చేస్తాం**
- **కొండా చరణ్ బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు**



**చర్ల, డిసెంబర్ 4( డిడి 9 వార్త)**

చర్ల మండల కేంద్రంలోని బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో ఎన్నికల ప్రచార ప్రారంభ సమావేశన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి కొండా చరణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కొండా చరణ్ మాట్లాడుతూ చర్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ పదవికి బీఎస్పీ బలపరిచిన అభ్యర్థి గుర్రాల దుర్గ భవాని ఎన్నికల గుర్తు కత్తెర గుర్తును కేటాయించాలని చర్ల మేజర్ పంచాయతీలోని ప్రజలు వారి అమూల్యమైన ఓటును కత్తెర గుర్తుపై వేసి బహుజన ఉద్యమ నాయకురాలైన గుర్రాల దుర్గ భవానిని అత్యధిక మెజారిటీతో మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ గా గెలిపించాలని కోరారు. ఖద్దరు బట్టల కరెన్సీ రాజకీయాలను ఓడించాలని సర్వ సమానత్వం గల సుపరిపాలన అందిచగల బీఎస్పీ కి అధికారం ఇవ్వాలని గుర్రాల దుర్గ భవాని గెలుపు చర్ల మేజర్ పంచాయితీ అభివృద్ధికి మలుపని అన్నారు. ఆశీర్వదించి అవకాశం ఇవ్వండి అన్ని హామీలను అమలు చేస్తాం అని ప్రజా క్షేమం, పంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.

**బీఎస్పీ పార్టీ మేనిఫెస్టో....**

దేవాలయ భూములను ఆలయ కమిటీకి అప్పగిస్తాం. మసీదు కు కేటాయించిన భూమిని కమిటీకి అప్పగిస్తాం. అదనపు మంచినీటి ట్యాంకు నిర్మిస్తాం. అన్ని కులాల వారికి అభ్యుదయ భవనాలు నిర్మిస్తాం. ఐదు ఎకరాల క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేస్తాం. విలేకరులకు ఐదు సెంట్ల భూమిని కేటాయించేలా ప్రయత్నం చేస్తాం. గ్రామపంచాయతీ కాంప్లెక్స్ అద్దె రేట్లు తగ్గిస్తాం. విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్, సైకిల్ లు పంపిణీ చేస్తాం. చర్ల మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేస్తాం. చర్ల లోని ప్రతి దేవాలయానికి ప్రతి ఏటా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తాం. పది లక్షలతో గిరిజన మ్యూజియం కట్టిస్తాం. చర్ల నడిబొడ్డులో స్విమ్మింగ్ పూల్ నిర్మిస్తాం. చర్ల పంచాయతీలో ఉన్న కోతుల బెడదను శాశ్వతంగా పరిష్కరిస్తాం. ప్రభుత్వాసుపత్రిలో సిటీ స్కానింగ్ ఏర్పాటు చేస్తాం. ఫ్రీ కంప్యూటర్ కోచింగ్ ఏర్పాటు చేస్తాం. డ్రైనేజీలు, అంతర్గత రోడ్లు నిర్మిస్తాం. ప్రభుత్వ జూనియర్ కళాశాల, సాయిబాబా గుడి సమీపంలో ఉన్న మద్యం దుకాణం వేరే చోటుకు మారుస్తాం. అవసరం ఆయన చోట విద్యుత్ స్తంభాలను వేపిస్తాము. నీతి నిజాయితీగా ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటూ భారత రాజ్యాంగాన్ని సర్వదా అనుసరిస్తూ సర్వ సమానత్వాన్ని మతసామరస్యాన్ని పాటిస్తూ అందరినీ గౌరవిస్తూ ప్రజల ఆశీస్సులతో సుపరిపాలన కొనసాగిస్తాం అని అన్నారు.



## అంతర్గాం విమానాశ్రయం ప్రతి పాదిక స్థలాన్ని పరిశీలించిన ఎయిర్ పోర్ట్ ఆథారిటి బృందం


**పెద్దపల్లి , డిసెంబర్ 04, (డి డి 9 వార్త):**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండల కేంద్రంలో గతంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ ప్రతిపాధిక అటు కేంద్రంలోనూ, ఇటు శాసనసభలోను ఏర్పాటు విషయాన్ని వారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. దీనిలో భాగంగానే విమానాశ్రయ ప్రాతిపదిక స్థలాన్ని ఎయిర్ పోర్ట్ ఆథారిటి బృందం, పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య,తహాశీల్దార్ రవీందర్ పటేల్, సంబంధిత వివిధ శాఖల ప్రభుత్వాధికారులు అంతర్గంలోని స్థలం గోదావరి నది పరివాహక ప్రాంతం, గోలివాడ పంప్ హౌస్, ఎల్లంపల్లి ప్రాజెక్టు, పెద్దంపేట రైల్వే స్టేషన్, ఎన్టిపిసి, సింగరేణి సర్వే ల్యాండ్ రికార్డ్స్, పరిసర ప్రాంతాలను ఎయిర్ పోర్ట్ ఆథారిటి బృందం మ్యాప్ ల ద్వారా పరిశీలించడం జరిగింది. అనంతరం పరిశీలించినటువంటి పరిసర ప్రాంతాల సమస్యలను ఎయిర్ పోర్ట్ ఆథా రిటి బృందం రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ కు వివరించడం జరిగింది. అలాగే వివిధ శాఖల అధికారులతో మాట్లాడి దానికి సంబంధించిన వాటికోసం అడిగి తెలుసుకుని ఆ పరిసర ప్రాంతాలలో ఏది అనుకూలంగా ఉందో, ఏవి అనుకూలంగా లేవో సంబంధిత అధికారులకు సంబంధిత ఎయిర్ పోర్టు ఆథారిటి అధికారులు సలహాలు, సూచనలు ఇస్తూ, తక్షణమే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఇట్టి విషయాన్ని తెలియజేస్తామని ఎయిర్ పోర్ట్ ఆథారిటి బృందం తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, అంతర్గాం తహాశీల్దార్ తూము రవీందర్ పటేల్, డిప్యూటీ తహాశీల్దార్ మల్యాల తిరుపతి, కలెక్టరేట్ సూపర్డెంట్ విజయ్, కలెక్టరేట్ జిల్లా అధికారులు,రెవెన్యూ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, ఇరిగేషన్ శాఖ, సంబంధిత వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ వేడుకలు

**మియాపూర్, డిసెంబర్ 4 (డిడి9 వార్త):**

మియాపూర్‌లో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. రాచమల్ల ఓం ప్రకాశ్ గౌడ్ మరియు వారి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఆధ్యాత్మిక శోభతో సాగి, స్వామివారి దివ్య ఆశీర్వాదాలు అందుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి, అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని సేవ కార్యక్రమంలో భాగమయ్యారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొనడంతో ఆలయం ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. ఈ సందర్భంగా కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మరియు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీ బండి రమేష్ , బాలకృష్ణ, నాగుల్ పటేల్ , రాచమల్ల కృష్ణ పటేల్ వీరేందర్ గౌడ్ , రాచమల్ల భాస్కర్ గౌడ్ , రామకృష్ణ గౌడ్ , తాండ్ర రాంచందర్ గౌడ్ , గోపాల్ , గోకినేపల్లి రమేష్, కామినేని వాసు తదితర ప్రముఖులు పాల్గొనడం ద్వారా ఈ వేడుక మరింత విశిష్టతను సంతరించుకుంది. కార్యక్రమం ముగిసిన అనంతరం భక్తులు మాట్లాడుతూ— అధ్యాత్మికత, సేవభావం, సాంప్రదాయ విలువలను ప్రతిబింబించే విధంగా ఈ కార్యక్రమం అత్యంత శ్రద్ధగా నిర్వహించబడిందని, భక్తులందరికీ ఆనందం, ప్రశాంతత కలిగిందని అభిప్రాయపడ్డారు. ఈ మహా పడిపూజ వేడుక మియాపూర్ ప్రాంతంలో ఆధ్యాత్మికత, సమన్వయం, సేవ భావనలకు ప్రతీకగా నిలిచింది.



# బి ఆర్ ఎస్, నాయకులు ఖబద్ధార్

**డిడి9వార్త /రామగుండం డిసెంబర్ 4:**

చేత గాని కానీ బిఆర్ఎస్, నాయకులు అడ్డగోలుగా మాట్లాడడం మీ ముగ్గురికి రాబోవు రోజుల్లో ప్రజల్లో నమ్మకం పోవడం ఖాయం టిఆర్ఎస్ నాయకుల ఆర్ ఎఫ్ సి ఎల్ ఇసుక అనేక కుంభ కోణంలో రామగుండం టిఆర్ఎస్ నాయకులు గతంలో చేసిన సంగతి తెలిసిందే కూడా ప్రజలకు అందరికీ తెలుసు మీరేదో ఇప్పుడు ప్రజల మీద కపట ప్రేమ చూపిస్తే జనాలు నమ్మరు ఖబర్దార్ ఖబర్దార్ చెప్తారు. కాంగ్రెస్ పార్టీ ఏ అంటేనే అభివృద్ధి అభివృద్ధి అంటే కాం గ్రెస్ పార్టీ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ చేస్తున్న అభివృద్ధి బాటలో రెండు సంవత్సరాల గెలుపొంది తరంగంలో గత 25 సంవత్సరాల నుండి ఏ ఒక్క ఎమ్మెల్యే కూడా రామగుండం



నియోజకవర్గం చెయ్యలేదు అభివృకాం గ్రెస్పై తిట్లు తిట్టడం కాదు టిఆర్ఎస్ నాయకు అభివృద్ధివైపు అడుగులు వేస్తోంది ఎమ్మెల్యే రాజు ఠాకూర్ మక్కన్ సింగ్ చేస్తున్న అభివృద్ధి ఓర్వలేక టిఆర్ఎస్ నాయకులు అవ్వకు చివాకులు మాట్లాడుతున్నారు, ఖబర్దార్ టిఆర్ఎస్ నాయకుల్లారా మీరు గత పది సంవత్సరాలు అధికారం లోని రామగుండం చేసిన అభివృద్ధి ఇక్కడికి వచ్చి నిధులను వేరే జిల్లాకు తరలించడం తప్ప అది చేసింది ఏం లేదు మీరు చేసిన అవినీతి ఒక్కటి కాదు రెండు కాదు అడ్డగోలుగా ఉన్నాయి మీ హయాంలో పాలకుర్తి మండలం లో ఆర్ ఎఫ్ ఎల్ ఉద్యోగాలు ఇస్తానని భార్య మీద పుస్తెలన్నీ మీకు డబ్బులు కట్టడం జరిగింది మీరు నౌకరి ఇవ్వక పోవడంతో ఆ వ్యక్తులు ఆత్మహత్య చేసుకున్నారు అయినా మీకు సిగ్గు శరం లేదు కళ్ళు ఉండి కబోదులు మాదిరి చేస్తున్నారు, అభివృద్ధి కనబడి అందులు అభివృద్ధి జరుగుతుందని రామగుండం ప్రజలు సంతోషిస్తున్నారు మీరు పది సంవత్సరాలు ఏం చేశారు, అభివృద్ధి ఒక్కటీ చూపించండి మా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ 800 మెగా విద్యుత్ కేంద్రం 500 వాట్స్ విద్యుత్ ప్లాంట్ కేంద్రం తీసుకొచ్చిన జీర్ణించుకోలేకపోయి మీరూ అభివృద్ధిని చూసి భయపడి మీరు చేసే తప్పులకు భయపడి మంత్రి అయితే మమ్మల్ని ఇబ్బంది చేస్తాడేమో అని మీరు మా ఎమ్మెల్యే పై నిందలు వేయడం సరైనది కాదు మీరు చేయాలనుకుంటే మా ఎమ్మెల్యే కి మీరు సహకరించండి. అభివృద్ధి గురించి చెప్పండి అంతేగాని ముగ్గురు ఒకటే మీదాంట్లో మీకు పడక ఏదో జనాల దృష్టిలో మేమంతా ఒకటే అనే విధంగా మాట్లాడడం సరికాదు ఖబడ్దార్ టబి ఆర్ ఎస్, నాయకుల్లారా ఇక ముందు ఇలాంటి అవాకులు చివాకులు మాట్లాడితే కాంగ్రెస్ కార్యకర్తలు ఊరుకోరని కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా నాయకులు గుండేటి శంకర్ ఒక ప్రకటనలో హెచ్చరించడం జరింగింది.



## గ్రామ పంచాయతీ ఎన్నికలపై ముత్తారం పోలీసుల అవగాహన సదస్సు

- **శాంతియుత ఎన్నికల కోసం పటిష్ట బందోబస్తు చర్యలు: డీసీపీ రామ్ రెడ్డి**

**పెద్దపల్లి బ్యూరో, డిసెంబర్ 04 (డిడి9 వార్త):**

రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ముత్తారం పోలీసు స్టేషన్ ఆధ్వర్యంలో ఖమ్మంపల్లి, ఓడేడు, అడవి శ్రీరాంపూర్, కేసనపల్లి గ్రామాల్లో ఎన్నికల కోడ్‌పై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, ఏసీపీ మడత రమేష్, ప్రజలు, అభ్యర్థులు, యువతకు ఎన్నికల నిబంధనలు, నిషేధిత చర్యలు వివరించారు. ఎన్నికల సమయంలో గొడవలు, బెదిరింపులు, డబ్బు-మద్యం పంపిణీ, సోషల్ మీడియా దుర్వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని డీసీపీ హెచ్చరించారు. ఏవైనా అక్రమాలు గమనిస్తే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఎన్నికలు శాంతియుతంగా జరిగేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఐ రాజు, ఎస్ఐ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బందిచే దర్బార్ నిర్వహించిన ములుగు జిల్లా ఎస్పీ

- **పోలీస్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించిన ఎస్ పి**
- **సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తానని హామీ**
- **ఎస్ పి సుధీర్ రామనాధ్ కేకన్ ఐపీఎస్**





**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా పోలీస్ అధికారి సుధీర్ రామనాథ్ కేకాన్ జిల్లా స్పెషల్ పార్టీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సిబ్బంది సంక్షేమం, భద్రత, ఉద్యోగ కార్యాచరణ వంటి అంశాలపై సమావేశం జరిగింది. స్పెషల్ పార్టీ సిబ్బంది విధుల్లో ఎదుర్కొనే సవాళ్లు, ఆపరేషనల్ అవసరాలు, ఫీల్డ్ లో కలుగు ప్రతికూల పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఎస్ పి సిబ్బందితో వివరంగా చర్చించారు. అనంతరం సిబ్బంది ఆరోగ్యం, భద్రత, విశ్రాంతి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టినుంచారు.

**ఎస్పీ సిబ్బందితో మాట్లాడుతూ**

"స్పెషల్ పార్టీ జిల్లా భద్రతలో అతి ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఫీల్డ్ లెవెల్ లో అవసరమైన సహకారం, సౌకర్యాలు అందించడం జరుగుతుంది తగు శిక్షణ మరియు రక్షణ సామగ్రి కల్పించేందుకు శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని జిల్లాలో ని సిబ్బంది అందరం ఒకే జట్టుగా పని చేయాలనీ అన్నారు. సిబ్బంది తెలియచేసిన సమస్యలు, అభ్యర్థనలు వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని ఎస్ పి హామీ ఇచ్చారు. సిబ్బందితో సమావేశానంతరం రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఆపరేషన్స్ తిరుపతి చే సిబ్బంది సంక్షేమం భద్రత దృశ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారికి ఎటువంటి సమస్య వచ్చిన నేరుగా తన దృష్టికి తీసుకు రావాలని తెలియజేశారు.





## డిసెంబర్ 11 సమావేశానికి వెండర్స్ నాయకులు తప్పనిసరిగా హాజరు కావాలి

- **హమాలీ కూలీ రేట్ల పెంపు పై డి.సి.ఎల్ సమక్షంలో చర్చలు; న్యాయం చేయాలని ఎం.ఎ. గౌస్ డిమాండ్**


**పెద్దపల్లి బ్యూరో, డిసెంబర్ 04 (డిడి9 వార్త):**

గోదావరిఖని కూరగాయల మార్కెట్‌లో హమాలీల కూలీ రేట్లు ఏడేళ్లుగా పెంచకపోవడంతో, ఈ అంశంపై డిసెంబర్ 11న కరీంనగర్‌లో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ సమక్షంలో చర్చలు జరగనున్నాయి. ఈ సమావేశానికి వెజిటబుల్ వెండర్స్ అసోసియేషన్ నాయకులు తప్పనిసరిగా హాజరవ్వాలని, హమాలీ కార్మికులకు న్యాయమైన రీతిలో కూలీ రేట్లు పెంచాలని ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ. గౌస్ కోరారు. వినతులు ఇచ్చినా చర్యలు తీసుకోకపోవడంతో ఈ సమావేశం కీలకమని తెలిపారు. అవసరమైతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వం హమాలీలకు ఈఎస్ఐ, పిఎఫ్, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల వంటి సౌకర్యాలు అందించాలని కూడా ఆయన డిమాండ్ చేశారు.

# ఇంటి పన్ను చెల్లింపుదారులకు యజమాని పేరు నమోదు చేయాలి

- **పేద, మధ్యతరగతి గృహాలకు చట్టబద్ధత కల్పించాలి—ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ**







**పెద్దపల్లి బ్యూరో, డిసెంబర్ 04 (డిడి9 వార్త):**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇంటి పన్ను చెల్లిస్తున్న వారికి మున్సిపల్ రికార్డుల్లో యజమాని పేరును నమోదు చేయాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సి.డి.ఎం.ఓ, సంబంధిత అధికారులు, స్థానిక ఎమ్మెల్యేలకు లేఖ రాసినట్లు తెలిపారు. సింగరేణి, ప్రభుత్వ స్థలాల్లో 100-200 గజాలలో పేద, మధ్యతరగతి కుటుంబాలు నిర్మించుకున్న ఇండ్లకు రిజిస్ట్రేషన్ లేదన్న కారణంతో మున్సిపల్ శాఖ 'హోల్డర్ ఆఫ్ ప్రాపర్టీ' పేరుతో మాత్రమే ఇంటి నెంబర్ ఇచ్చి పన్నులు వసూలు చేస్తున్నదని ఆయన చెప్పారు. యజమాని పేరు నమోదు చేయకపోవడంతో గృహ రుణాలు రాకపోవడం, ఆస్తి మార్పిడి జరగకపోవడం వంటి అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఆధార్, ఆహార భద్రత కార్డు, కార్పొరేషన్ ఇచ్చిన పన్ను రశీదుల ఆధారంగా యజమాని పేర్లు మున్సిపల్ రికార్డుల్లో నమోదు చేసి చట్టబద్ధత కల్పించాల్సిన అవసరం ఉందని మద్దెల దినేష్ అన్నారు. ఇది ప్రభుత్వంపై ఆర్థిక భారం కాకుండా, ఆదాయం పెరగడానికే దోహదం చేస్తుందని అభిప్రాయపడ్డారు. గత ప్రభుత్వం ఈ అంశాన్ని లెక్కచేయలేదని, ప్రస్తుత ప్రభుత్వం పునరాలోచించి అర్హులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.



## పేరూరు మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

**వాజేడు, డిసెంబర్ 4 (డీడీ9 వార్త):**

ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని పేరూరు గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ యాలం సరస్వతి గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీఆర్ఎస్ పార్టీని వీడి, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలతో ఆకర్షితులై ఆమెతోపాటు గ్రామానికి చెందిన 20 కుటుంబాలు కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాద్ రాజు, కాకర్లపూడి కళ్యాణ్ బాబు ఆధ్వర్యంలో జరిగిన చేరిక కార్యక్రమంలో యాలం సరస్వతి కాంగ్రెస్ కండువా కప్పుకుని అధికారికంగా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా దంతులూరి విశ్వనాథ ప్రసాద్ రాజు మాట్లాడుతూ—కాంగ్రెస్ పార్టీలో చేరిన సరస్వతి కుటుంబానికి పార్టీ అన్నివేళలా అండగా నిలుస్తుందని తెలిపారు. పేరూరు పంచాయతీ స్థాయిలో కాంగ్రెస్ కార్యకర్తలు కలిసి పనిచేసి రాబోయే పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొల్లె వెంకన్న, నల్లగా రమేష్, కురుసం కృష్ణమూర్తి, ఆనందరావు, బొల్లె నరేష్, గార రాంబాబు, తోటపల్లి ఎల్లయ్య, కోరం పగిడయ్య, అరికిల్ల రఘుపతి, అరికెల చిన్న సమ్మయ్య, తల్లడి శ్రీకాంత్, నవీన్ యాదవ్, ఎర్రావుల నరేష్, తూనూరు జయస్ పాల్గొన్నారు.



## బెస్తగూడెం సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థిగా మేడి భీమేశ్వరి నామినేషన్

**వెంకటాపురం, డిసెంబర్ 04 ( డిడి9 వార్త )**

బెస్తగూడెం గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా, కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా మేడి భీమేశ్వరి నేడు తమ నామినేషన్‌ను దాఖలు చేశారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలు చేస్తూ ర్యాలీగా వెళ్లడంతో నామినేషన్ కేంద్రం వద్ద పండగ వాతావరణం నెలకొంది. గ్రామ అభివృద్ధి, మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే సంకల్పంతో మేడి భీమేశ్వరి ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు తెలిపారు. నామినేషన్ దాఖలు అనంతరం, వారు మాట్లాడుతూ... "గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తాను అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను , అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి, వారి ఆశీర్వాదంతో గెలుపొందుతాను," అని ధీమా వ్యక్తం చేశారు.గ్రామంలోని ప్రధాన సమస్యలను పరిష్కరించేందుకు భీమేశ్వరికి తమ పూర్తి మద్దతు ఉంటుందని నాయకులు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్యం సునీల్, బాలసాని వేణులతో పాటు పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రోశయ్యకు నివాళులు, రామగుండంలో ఆన్‌లైన్ నల్లా బిల్లు లాంచ్

- **కమిషనర్ అరుణశ్రీ నేతృత్వంలో రెండు కార్యక్రమాలు నిర్వహణ**

**పెద్దపల్లి బ్యూరో, డిసెంబర్ 04 (డిడి9 వార్త):**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు-కర్ణాటక గవర్నర్‌గా పని చేసిన కొణిజేటి రోశయ్య వర్ధంతి సందర్భంగా రామగుండం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీ గురువారం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ మారుతి ప్రసాద్, ఇంజనీర్ పి.వి. రామన్, సెక్రటరీ ఉమా మహేశ్వర్ రావు, అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఆర్ఓ ఆంజనేయులు, ఎసిపి శ్రీహరి, టిపిఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. తరువాత రామగుండం నగర పాలక సంస్థ ఆన్‌లైన్ నల్లా బిల్లు చెల్లింపు సదుపాయాన్ని అధికారికంగా ప్రారంభించింది. కమిషనర్ జె. అరుణశ్రీ హ్యాండ్‌హెల్డ్ మిషన్ ద్వారా మొదటి ఆన్‌లైన్ రశీదును వినియోగదారునికి అందజేశారు. ఇప్పటి వరకు మాన్యువల్‌గా నగదు చెల్లించాల్సిన అవసరం ఉండేది. ప్రస్తుతం సీడీఎంఏ వెబ్‌సైట్, మీసేవా కేంద్రం, వార్డు అధికారుల వద్ద ఉన్న హ్యాండ్‌హెల్డ్ మిషన్లద్వారా ఎక్కడి నుండైనా నల్లా బిల్లులు నగదురహితంగా చెల్లించవచ్చు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి నల్లా బిల్లు ఆన్‌లైన్ చెల్లింపు ప్రారంభమవడంతో, నగర పాలక సంస్థ పరిధిలోని 40,244 నల్లా కనెక్షన్ వినియోగదారులు లాభపడనున్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ పి.వి. రామన్, సీనియర్ అసిస్టెంట్ సాగర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రావు, మేప్మా టిఎంసి మౌనిక పాల్గొన్నారు.



## బూర్గంపాడు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడి తొలగింపు!

- **నూతన అధ్యక్షుడిగా ఎడారి శివరామకృష్ణ బాధ్యతలు స్వీకరణ**

**బూర్గంపాడు డిసెంబర్ 04 డిడి9 వార్త**

బూర్గంపాడు ప్రెస్ క్లబ్ (మీడియా వెల్ఫేర్ సొసైటీ) అధ్యక్షుడు చెన్నం హనుమంతుపై క్లబ్ సభ్యులు చర్యలు తీసుకున్నారు. ప్రెస్ క్లబ్ విధివిధానాలను, నియమ నిబంధనలను ఉల్లంఘించిన కారణంగా ఆయన్ను పదవి నుండి తొలగించినట్లు క్లబ్ సభ్యులు ప్రకటించారు. క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా తీసుకున్న ఈ నిర్ణయం మేరకు, తక్షణమే నూతన అధ్యక్షుడిగా ఎడారి శివరామకృష్ణను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు అందరూ నూతన అధ్యక్షుడికి అభినందనలు తెలియజేశారు. పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం నూతన అధ్యక్షుడు ఎడారి శివరామకృష్ణ మాట్లాడుతూ, ప్రెస్ క్లబ్ నిర్వహణలో క్రమశిక్షణ, నిబంధనల పాటించడం అత్యంత ముఖ్యం అని స్పష్టం చేశారు. "ప్రెస్ క్లబ్ యొక్క నియమాలను, నిబంధనలను పాటించకపోవడం లేదా అవిధేయత చూపడం, అలాగే ప్రవర్తనలో మార్పు, నిర్లక్ష్యం, పనితీరు పట్ల శ్రద్ధ లేకపోవడం వంటి లక్షణాలతో ఉన్నవారిని తక్షణమే తొలగించడం జరుగుతుంది" అని ఆయన గట్టిగా ప్రకటించారు. తాను అధ్యక్షుడిగా పదవి స్వీకరించానని సభాముఖంగా తెలియజేస్తూ, భవిష్యత్తులో మీడియా అంటే ప్రజల్లో ఒక నమ్మకాన్ని సృష్టించడానికి పూర్తి అంకితభావంతో పనిచేస్తానని శివరామకృష్ణ పేర్కొన్నారు. ఈ నమ్మకాన్ని ఏ మాత్రం వృధా చేయబోనని ఆయన ప్రతిన బూనారు. ఈ కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ సభ్యులు, పలువురు ప్రముఖులు హాజరయ్యారు.





## భద్రాచలం హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు

- **నాసిరకం ఆహారంపై ఫుడ్ సేఫ్టీ అధికారుల కొరడా**
- **ముక్కోటి ఉత్సవాల వేళ అప్రమత్తత**
- **47 కేజీల ఆహార పదార్థాలు సీజ్, నోటీసులు జారీ**

**భద్రాచలం, డిసెంబర్ 04 (డిడి9 వార్త)**

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి సన్నిధిలో జరుగనున్న ముక్కోటి ఏకాదశి అధ్యయన ఉత్సవాలు, తెప్పోత్సవం, ఉత్తర ద్వారా దర్శనం మహోత్సవాలకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్న దృష్ట్యా, పట్టణంలోని హోటళ్లలో నాసిరకమైన ఆహార వస్తువులను భక్తులకు అందించకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆహార భద్రత అధికారి శరత్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో, గురువారం నాడు ఆయన నేతృత్వంలో అధికారులు భద్రాచలం పట్టణంలోని దేవస్థానం పరిసర ప్రాంతాలు, బ్రిడ్జి సెంటర్, కూనవరం రోడ్డులో ఉన్న పలు హోటళ్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో హోటల్ సిబ్బంది కస్టమర్ల కోసం తయారు చేస్తున్న వివిధ ఆహార పదార్థాలను గమనించారు. వంటగదిలో ఎటువంటి భద్రతా ప్రమాణాలు పాటించకుండా సిద్ధం చేసిన 10 కేజీల చికెన్, 20 కేజీల టమాటో గ్రేవీ, 5 కేజీల చిల్లి గ్రేవీ, 12 కేజీల రెడ్ చిల్లీ గ్రేవీని అధికారులు గుర్తించి సీజ్ చేశారు. మొత్తం 47 కేజీల ఈ ఆహార పదార్థాల నమూనాలను 'యాక్ట్ నమూనాలు' (Act Samples), 'సర్వేలైన్ నమూనాల' కోసం సేకరించారు. ఆహార భద్రతా ప్రమాణాలు పాటించనందుకు గానూ, సంబంధిత హోటల్ యజమానులకు తక్షణమే 'మెరుగుదల నోటీసులు' జారీ చేయడం జరిగిందని అధికారి శరత్ తెలిపారు. భక్తులకు స్వచ్ఛమైన, సురక్షితమైన ఆహారాన్ని అందించేలా పర్యవేక్షణ కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫుడ్ సేఫ్టీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# లైఫ్ లైన్ తులసి హాస్పిటల్‌లో అరుదైన నోటిద్వారా థైరాయిడ్ సర్జరీ విజయవంతం..

**డి డి9 వార్త కాప్రా**

ఈ.సి.ఐ.ఎల్ లైఫ్ లైన్ తులసి హాస్పిటల్‌లో వైద్యులు మరో అరుదైన, అత్యాధునిక శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి వైద్య రంగంలో తమ ప్రతిభను మరోసారి చాటుకున్నారు. 60 ఏళ్ల వయస్సున్న ఒక వ్యక్తి గొంతులో థైరాయిడ్ సమస్యతో ఆసుపత్రికి రాగా, అన్ని విస్తృత పరీక్షలు నిర్వహించిన అనంతరం నోటిద్వారా ఎండోస్కోప్ సహాయంతో బయట ఎలాంటి కట్స్, సిజరింగ్ లేకుండా "ట్రాన్స్ ఓరల్ ఎండోస్కోపిక్ థైరాయిడ్ వెస్టిబ్యులర్ విధానం" (TOETVA) పద్ధతిలో థైరాయిడ్ సర్జరీని విజయవంతంగా పూర్తి చేశారు.

సాధారణంగా ఈ తరహా ఆపరేషన్లు చేయాలంటే ఎంతో అనుభవం, నైపుణ్యం కలిగిన వైద్యులు అవసరం. అలాంటి అరుదైన శస్త్రచికిత్సను ఈస్ట్ హైదరాబాద్‌లో కేవలం లైఫ్ లైన్ తులసి హాస్పిటల్‌లో మాత్రమే నిర్వహించడం గర్వ కారణం అని ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది. ఈ శస్త్రచికిత్స అనంతరం పేషెంట్ 24 గంటలలోనే లేచి నడవడం ప్రారంభించడం వైద్య బృందానికి మరింత ఆనందాన్ని కలిగించింది. ఈ సందర్భంగా లైఫ్ లైన్ తులసి హాస్పిటల్ చైర్మన్, చీఫ్ సర్జన్ డా. జె.ఎస్. రాజ్ కుమార్ మాట్లాడుతూ, TOETVA పద్ధతిలో నోటిద్వారా థైరాయిడ్ సర్జరీ చేసి పేషెంట్‌కు బయట ఎలాంటి మచ్చలు లేకుండా వేగంగా కోలుకునేలా చేయడం అత్యంత సంతోషకరం. ఇది మా ఆసుపత్రి వైద్య బృందం సమష్టి కృషికి ప్రతిఫలం. ఈ విజయంతో ఈస్ట్ హైదరాబాద్ ప్రజలకు మరింత మెరుగైన సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించగలుగుతాం అన్నారు. ఈ ఆపరేషన్‌లో డా. జె.ఎస్. రాజ్ కుమార్‌తో పాటు డా. కల్నల్ కె.ఆర్. రావు, డా. కరుణాకర్, డా. ప్రఫుల్, డా. భార్గవ పాల్గొన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో పాటు అనుభవజ్ఞులైన వైద్యుల సేవలతో లైఫ్ లైన్ తులసి హాస్పిటల్ ఈ ప్రాంత ప్రజలకు విశ్వసనీయ వైద్య సేవలు అందిస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు.

# మండల కేంద్రంలో భట్టుపల్లి గ్రామపంచాయతీ స్థానిక ఎన్నికలు

**పినపాక కరకగూడెం డిసెంబర్ 4 (డి డి 9 వార్త)**

మండల కేంద్రంలో భట్టుపల్లి గ్రామపంచాయతీ రాజకీయంగా కీలక ప్రాధాన్యం కలిగిన ప్రాంతం. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రజల్లో, రాజకీయ నాయకుల్లో ఉత్కంఠ పెరుగుతోంది. ఈసారి అభ్యర్థుల వ్యక్తిగత బలం,పార్టీల సంప్రదాయ ఓటు బ్యాంక్ కంటే ఏజెండా ఆధారిత ఎన్నికగా మారే అవకాశాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి.

**టీఆర్ఎస్ (ప్రస్తుత బీఆర్ఎస్)..**


గత పదేళ్లలో చేసిన అభివృద్ధి పనులను ప్రధానంగా ప్రజల ముందుకు తీసుకువెళ్తోంది. రోడ్లు, తాగునీరు, డ్రేనేజీ, వెలుగుల ఏర్పాటు, సంక్షేమ పథకాలు - ఇవన్నీ ప్రజల్లో తిరిగి తన పట్టు బలపడుతుందనే నమ్మకంతో ప్రచారంలో ముందుకు తెస్తోంది. గ్రామాలలో అమలు చేసిన పథకాలు, మిషన్ భగీరథ, పింఛన్లు దళితులకు 10 లక్షలు, డబుల్ బెడ్ రూమ్, బెనిఫిషియరీల సంఖ్య, నాయకుల గ్రామస్థాయి పర్యటనలు——ఇవి “మార్పు అవసరం” అనే నినాదాన్ని బలంగా ఉపయోగించి టీఆర్ఎస్ అజెండాలో ప్రధాన అంశాలు.

**కాంగ్రెస్ పార్టీ ...**

మరోవైపు విభిన్న వ్యూహాన్ని అవలంబిస్తోంది. అభివృద్ధి పేరుతో జరిగిన లోపాలను, బకాయిలలో ఉన్న స్థానిక సమస్యలను ప్రజల దృష్టికి తీసుకువస్తోంది. గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న పనులు, పేద కుటుంబాల సమస్యలు, యువతకు నిరుద్యోగం, రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులు, ఇందిరమ్మ ఇల్లు —— ఇవన్నీ కాంగ్రెస్ అజెండాలో ప్రధానంగా ఉన్నాయి. ప్రజలలో తన ఎదుగుదలను ప్రదర్శించేందుకు కసరత్తు చేస్తోంది.

ఇరు పార్టీల నాయకులు బూత్ స్థాయిలో పర్యటనలు వేగం పెంచి ఇంటింటికి చేరుకుంటున్నారు. మహిళలు, యువత, రైతులు వంటి వర్గాలను టార్గెట్ చేస్తూ ప్రచారాన్ని తీర్చిదిద్దుతున్నారు. మండల కేంద్రంలో భట్టుపల్లి గ్రామపంచాయతీ ప్రజలు ఏ ఏజెండాను నమ్ముతారు? అభివృద్ధికి ఓటేస్తారా? లేక మార్పు కోసం చేతులు కలుపుతారా? అనే ప్రశ్నలు ఉత్కంఠ రేకెత్తిస్తున్నాయి. చివరకు ఈ ఎన్నికల్లో టీఆర్ఎస్ - కాంగ్రెస్ పోరులో ఏ పార్టీ ఏజెండా ఎగురుతుందో, ఎవరి వైపు ప్రజాభిప్రాయం తిరుగుతుందో... కొద్ది రోజుల్లోనే స్పష్టమవనుంది అన్నారు...





# గెలుపే లక్ష్యంగా బీజేపీ

**చర్ల, డిసెంబర్ 4 (డిడి 9 వార్త)**

చర్ల లోని భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యాలయం నందు గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. భారత జనతా పార్టీ చర్ల మండల అధ్యక్షుడు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పార్టీ అనుసరించ వలసిన విధి విధానాలు అందరూ పాటించాలని చర్చించారు. బీజేపి పార్టీ అధికార అభ్యర్థి ఎట్టి ఆమనిని గెలిపించే విధంగా ప్రణాళిక ఏర్పాటు చేసి గెలుపే ధ్యేయంగా ప్రజల్లో కి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పథకాలు తీసుకొని వెళ్ళాలని అన్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ ఆదేశాల ప్రకారం ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మచ్చా వీర్రాజు సర్పంచ్ అభ్యర్థి ఎట్టి ఆమని సంపూర్ణ మద్దతు తెలిపారని అన్నారు.



# ప్రచారానికి అనుమతి తప్పనిసరి...

- **ప్రచారాలను ప్రశాంతంగా నిర్వహించాలి..**
- **డి ఎస్పీ రవీందర్ రెడ్డి..**

**మణుగూరు.డిసెంబర్4 (డి డి 9వార్త)**

స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి ప్రజలను కోరారు.గురువారం మండలంలోని సమితి సింగారం పంచాయతీ లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు.అభ్యర్థులు గొడవలు పడకుండా, శాంతి భద్రతలు పాటిస్తూ ప్రశాంతంగా తమ ప్రచారాన్ని నిర్వహించుకోవాలన్నారు.అభ్యర్థులు తమ ప్రచార కార్యక్రమాలకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని సూచించారు.



# ఘనంగా అయ్యప్ప స్వామి 18 మెట్ల మహా పడిపూజ..

- **పాల్గొన్న గురుస్వాములు ఎన్.యం నాగేశ్వరరావు స్వామి.**
- **బ్రహ్మోపదేశ తంత్రి చెన్నారావు స్వామి.**

**డిసెంబర్ 4 డిడి 9 వార్త వెంకటాపు-రం.**

వెంకటాపురం మండలం బిసి మర్రిగూడెం సమ్మక్క సారక్క ఆలయ ప్రాంగణంలో, తన్నీరు వెంకట్ స్వామి శ్రీమతి సంధ్యారాణి, కుమారుడు కన్న స్వామి సిద్ధార్థ రాజ్ వారి ఆధ్వర్యంలో ఘనంగా అయ్యప్ప స్వామి 18 మెట్ల మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఆధ్యాత్మిక శోభతో సాగి, స్వామివారి దివ్య ఆశీర్వాదాలు అందుకున్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని సేవా కార్యక్రమంలో భాగమయ్యారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొనడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. ఈ మహా పడిపూజ లో వెంకటాపురం గురుస్వాములతో పాటు.. ఎన్. యం నాగేశ్వర రావు స్వామి, బ్రహ్మోపదేశ తంత్రి చెన్నారావు స్వామి పాల్గొని ఆధ్యాత్మికత, సేవాభావం, సాంప్రదాయ విలువలను ప్రతిబింబించే విధంగా ఈ కార్యక్రమం అత్యంత శ్రద్ధగా నిర్వహించబడింది. ఈ మహా పడిపూజ వేదిక వెంకటాపురం ప్రాంతంలో ఆధ్యాత్మికత, సమన్వయం, భావనలకు ప్రతీకగా నిలిచింది.



# వాజేడు మండలంలో BJP సర్పంచ్, వార్డు నామినేషన్లు విజయవంతంగా






**వాజేడు, డిసెంబర్ 4 (డీడీ9 వార్త):**

వాజేడు మండల పరిధిలో BJP బలోపేతానికి కీలక అడుగులు వేసింది. ఈరోజు ఎడ్జర్లపల్లి, కృష్ణాపురం, టేకులా గూడెం గ్రామపంచాయతీలలో సర్పంచ్ మరియు వార్డు స్థానాలకు నామినేషన్లు దాఖలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం కందుల రాంకిషోర్ మరియు పెద్ద జగపతి సమక్షంలో విజయవంతంగా జరిగింది.

**ఎడ్జర్లపల్లి గ్రామపంచాయతీ**
**సర్పంచ్ అభ్యర్థి:**
ఆటమ్ మమతా
**వార్డు సభ్యుల అభ్యర్థులు:**
కోరాం రాజు
గగురి ఆనంద్
వశం పద్మ
ఆటమ్ సుభద్ర
సోడి అనిత
ఆటమ్ సౌజన్యా
కొంపెల్ల ప్రభాకర్
తోలేం సుమలత
తొలెం సమాదేవి
కొండగోర్ల సంజీవ్ కుమార్
**కృష్ణాపురం గ్రామపంచాయతీ**
సర్పంచ్ అభ్యర్థి:
తాండ్ర సోమరాజు
**టేకులాగూడెం గ్రామపంచాయతీ**
సర్పంచ్ అభ్యర్థి:
మట్టి రంజిత్

గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థులకు మద్దతు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం, గ్రామాభివృద్ధి లక్ష్యంగా BJP ముందుకు సాగుతుందని నాయకులు పేర్కొన్నారు.

నామినేషన్ కేంద్రాల్లో శాంతిభద్రతలు కట్టుదిట్టంగా అమలు చేసినట్లు అధికారులు తెలిపారు.

# అంతర్జాతీయ తానా వేదికపై ఆదివాసీ బాలిక ప్రతిభ

- **'పేన్ పండుం' కథతో మెరిసిన భద్రాచలం ఆదివాసీ చిన్నారి**
- **ఐటీడీఏ పీఓ అభినందన**

**భద్రాచలం, డిసెంబర్ 04 (డిడి9 వార్త)**

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) నిర్వహించిన ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ బాల రచయితల సమ్మేళనంలో భద్రాచలం ప్రాంతానికి చెందిన ఆదివాసీ చిన్నారి మడివి గురుత్వ సమందా సింగ్ తన 'పేన్ పండుం అడవి రహస్యం' కథతో అద్భుత ప్రతిభ కనబరిచింది. తానా ప్రపంచ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో నవంబర్ 30, 2025న అంతర్జాలంలో ఏకధాటిగా 13 గంటల పాటు జరిగిన 'బాలసాహిత్య భేరి' కార్యక్రమంలో యజ్ఞజా మోడల్ స్కూల్ విద్యార్థిని అయిన




గురుత్వ సమందా సింగ్ కథా విభాగంలో పాల్గొని, నిర్వాహకులు, వీక్షకుల ప్రశంసలు అందుకుంది.

గురువారం నాడు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తన ఛాంబర్‌లో ఈ బాల రచయిత్రిని ప్రత్యేకంగా అభినందించారు. అంతర్జాతీయ వేదికపై ఆదివాసీ ప్రతినిధిగా, సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొని, ఆదివాసీల చారిత్రక 'పేన్ పండగ' ఔన్నత్యాన్ని కథా రూపంలో అద్భుతంగా ప్రదర్శించిన చిన్నారిని ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా తానా వారు అందించిన ప్రశంసా పత్రాన్ని చిన్నారికి అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆదివాసీ రచయితల సంఘం వ్యవస్థాపక కార్యదర్శి గుమ్మడి లక్ష్మీ నారాయణ రచించిన 'ఆది యోధులు అజరామరులు', 'అనంత యానం' పుస్తకాలను, మరియు ఆల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెనక ప్రభాకర్ రచించిన 'తూత కొమ్ము' పుస్తకాలను రచయితలు పీఓ రాహుల్‌కు అందజేశారు. రచయితల కృషిని, వారి రచనల ప్రాధాన్యతలను అడిగి తెలుసుకున్న పీఓ, వారిని కూడా అభినందించారు.

ఈ కార్యక్రమంలో గురుత్వ సమందా సింగ్ తల్లిదండ్రులు మడివి నెహ్రూ దంపతులు, ఆల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు, పాఠశాల యాజమాన్యం మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# బచ్చల భారతి గెలుపే ఖాయం

- **కాంగ్రెస్ మద్దతు తెచ్చుకున్న టిడిపి అభ్యర్థి..**
- **నిస్వార్థ పరిపాలన బ్రాండ్‌తో మళ్లీ బరిలోకి**

**మణుగూరు, డిసెంబర్ 4, డిడి9 వార్త**

మణుగూరు స్థానిక రాజకీయాల్లో కీలక మార్పులు చోటుచేసుకుంటున్న తరుణంలో, టిడిపి అభ్యర్థి బచ్చల భారతి గెలుపుపై మండల తెదేపా నేతలు గురువారం ఘన విశ్వాసం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నేతలు, “ఈ సారి పంచాయతీ దిశ మార్చే ఎన్నిక ఇది... ప్రజాభిప్రాయం భారతి వైపే మొగ్గు చూపుతోంది” అని స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో తెదేపా శ్రేణులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు బలంగా అండగా నిలిచిన విషయం పేర్కొన్న నాయకులు, సమితి సింగారం సర్పంచ్ సీటు టిడిపికి కేటాయిస్తారన్న హామీ ఇంకా నెరవేరకపోవడం పై స్వల్ప అసంతృప్తి వ్యక్తం చేశారు. చివరి నిమిషం వరకు ఇచ్చిన మాట కోసం వేచి చూసినా స్పష్టత రాకపోవడంతో, టిడిపి నాయకులు నేరుగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు తుళ్లూరు బ్రహ్మయ్యను సంప్రదించినట్లు తెలిపారు. దీని పై స్పందించిన బ్రహ్మయ్య, “మాట అంటే మాటే... కాంగ్రెస్ తన వాగ్దానం నుండి వెనక్కు తగ్గదు,” అంటూ టిడిపి అభ్యర్థికి కాంగ్రెస్ పూర్తి స్థాయి మద్దతు ప్రకటించారని నేతలు వెల్లడించారు. దీంతో పినపాక పంచాయతీ ఎన్నికల్లో తెదేపా కాంగ్రెస్ సంకేత ఐక్యత కొత్త రాజకీయ సమీకరణలకు దారితీస్తోందని విశ్లేషకుల అభిప్రాయం. ఇదే ఊపులో బచ్చల భారతి ప్రచారం వేగం పెంచి, రెండు పార్టీల కార్యకర్తలతో కలిసి వాడా



వీధి తిరుగుతూ ప్రజలను అభ్యర్థిస్తోంది. గతంలో సర్పంచ్‌గా సేవలందించిన ఆమె అవినీతి లేని పరిపాలన, పారదర్శక చర్యలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు వంటి అంశాల్లో స్పష్టమైన ట్రాక్ రికార్డు కలిగి ఉండటమే ఆమెకు ప్రధాన బలం.

“గ్రామంలో పనిచేసిన పని... ప్రజల విశ్వాసమే నా సంపద” అని భారతి ప్రజలకు చెబుతున్నారని తెలిపిన నేతలు, ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం ఖాయం అంటున్నారు. ఈ విలేకర్ల సమావేశంలో టౌన్ అధ్యక్షులు ఎలమాటి పూర్ణచంద్రరావు, మళ్లీడి లోకేశ్వరరావు, మాజీ మండల అధ్యక్షులు దొడ్డి కృష్ణ, దారపనేని చెన్నకేశవులు, దారపనేని హరికృష్ణ, చావా శ్రీదేవి, మద్దెల భద్రయ్య, విజయలక్ష్మి, బోళ్ళ ఆంజనేయులు, యార్లగడ్డ రాజా, ముక్కెర రాజేష్, మమ్మనేని, బచ్చల సురేష్ తదితరులు పాల్గొన్నారు.





# అంతరించిపోతున్న గిరిజన సంస్కృతిని పరిచయం చేస్తున్న ట్రైబల్ మ్యూజియం!

- **శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు అరుదైన అనుభూతినిచ్చిన ఐటీడీఏ గిరిజన మ్యూజియం.**

**భద్రాచలం, డిసెంబర్ 04 (డిడి9 వార్త):**

భద్రాచలంలోని ఐటీడీఏ ప్రాంగణంలో ఉన్న ట్రైబల్ మ్యూజియం నేటి తరం విద్యార్థులకు గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను తెలియజేస్తూ పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోందని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ గోపాల్ అన్నారు.

గురువారం నాడు రాజుపేట కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాల నుంచి సుమారు 250 మంది విద్యార్థులు, 12 మంది ఉపాధ్యాయులు మ్యూజియంను సందర్శించారు. మ్యూజియంలో ఏర్పాటు చేసిన గిరిజనుల కళాఖండాలు, పాతకాలపు వస్తువులు, కట్టుబాట్లను విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గోపాల్ మాట్లాడుతూ, అంతరించిపోతున్న గిరిజన సంస్కృతిని నేటి బాలబాలికలకు అర్థమయ్యే రీతిలో తెలుగులో ముద్రించి ప్రదర్శించడం అభినందనీయమన్నారు. స్పష్టమైన సమాచారాన్ని తెలియజేస్తూ మ్యూజియం నిర్వహాకులు ప్రతి అంశాన్ని వివరించడం చాలా బాగుందని పేర్కొన్నారు.

మ్యూజియం సందర్శన ద్వారా విద్యార్థులలో మేధాశక్తి పెరిగి, గిరిజన సంస్కృతిపై పూర్తిస్థాయిలో తెలుసుకుంటారని ఆయన అన్నారు. అలాగే, కోయ భాషను నేర్చుకుని, అది అంతరించిపోకుండా కృషి చేస్తున్న ఐటీడీఏ పీవో రాహుల్‌కు పాఠశాల తరపున ధన్యవాదాలు తెలిపారు. మ్యూజియం ప్రాంగణంలోని ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులు భోజన కార్యక్రమాలు ముగించుకుని, ఆటస్థలంలో సరదాగా గడిపినట్లు ఆయన తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో స్వర్ణలత (ప్రైమరీ ఇన్‌చార్జ్), కోఆర్డినేటర్ మాధవి, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జ్ స్వతంజలి, ఉపాధ్యాయులు స్వప్న, నర్మద, రేణుక, పూజిత, వెంకటేశ్వరి, స్వాతి, సుప్రియ, సంధ్య, మ్యూజియం నిర్వహకులు మాధవి, చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ నుంచి బి ఆర్ ఎస్ పార్టీలోకి 30 కుటుంబాలు చేరిక

- **కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు గారు**

కరక గూడెం డిసెంబర్ 5 డిడి 9 వార్త:

కరకగూడెం మండలం పద్మాపురం గ్రామపంచాయతీ గ్రామ శాఖ అధ్యక్షులు తోలం రామారావు గారి ఆధ్వర్యంలో పద్మాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 30 కుటుంబాలు బి.ఆర్.ఎస్ పార్టీలోకి చేరినారు వీరిని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు గారు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన కుటుంబాల వారు మాట్లాడుతూ మాకు పోడు పట్టాలు ఇచ్చిన రేగా కాంతారావు గారి వెంటే మేమంతా ఉంటామంటూ నినాదాలు చేశారు రేగా కాంతారావు గారి వెంట ఉంటూ బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తాటి వెంగళరావు గారిని గెలిపించుకొని కాంతారావు గారి రుణం తీర్చుకుంటామని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం 16 గ్యారంటీల్లో ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని కేవలం అప్పు ద్వారా నడిచే ఫ్రీ బస్సు ఉచిత కరెంటు మాత్రమే అమలు చేస్తుందని మహిళలకు ఇస్తానన్న 2500 రూపాయలు పెంచుతామన్న పింఛన్లు కళ్యాణ లక్ష్మి లక్ష 16 వేల రూపాయలతో పాటు తులం బంగారం పిజి చదివితే లక్ష రూపాయలు పీహెచ్డీ అయితే ఐదు లక్షలు ఇస్తానన్న హామీలు తుంగలో తొక్కి ఏ ఒక్క హామీ కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని అన్నారు స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల సోమయ్య గారు పాల్గొన్నారు



# తిర్లాపురంలో ప్రచారం జోరందింది..

- **రేషన్ షాప్ ఏర్పాటు చేస్తా..**
- **సిపిఎం మద్దతుతో సర్పంచ్ అభ్యర్థి మడి వందన**

**మణుగూరు, డిసెంబర్ 4, డిడి9 వార్త**

మణుగూరు మండలంలోని తిర్లాపురం గ్రామంలో గురువారం సిపిఎం మద్దతుతో సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న మడి వందన (ఎమ్మెస్సీ బోటనీ) విస్తృత ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి వాడా, వీధిని సందర్శించిన ఆమె ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మడి వందన మాట్లాడుతూ, గ్రామంలో రేషన్ షాప్ లేకపోవడం వల్ల ప్రజలు 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న రామానుజవరానికి వెళ్లే పరిస్థితి ఉందని గుర్తుచేశారు. ప్రజలు ఎన్నుకుంటే తిర్లాపురంలో శాశ్వత రేషన్ షాప్ ఏర్పాటు చేయడం తన మొదటి కర్తవ్యమని ప్రకటించారు. విద్యార్థుల ప్రగతి దృష్ట్యా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేలా అనువైన వాతావరణాన్ని సృష్టిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా ప్రతి అర్హుడికి చేరేలా పారదర్శకమైన, నీతివంతమైన పరిపాలన అందిస్తానని తెలిపారు.







"నా గుర్తు ఫుట్‌బాల్... గ్రామ అభివృద్ధి కోసమే నా పోటీ. మీ ఒక్కో ఓటు తిర్లాపురానికి మార్పు తీసుకురావాలి" అని మడి వందన ప్రజలను కోరారు. ప్రచారంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు మడి నరసింహారావు, నైనారపు నాగేశ్వరరావు, వార్డు అభ్యర్థులు సోలం వీరమ్మ, తోలెం సునీత, బిజ్జా సమ్మయ్య, కూరం స్వరూప, బొగ్గం గోపమ్మ, తాటి వసంత, మడి శంకర్, అలాగే సిపిఎం శాఖ కార్యదర్శి తాటి నరసింహారావు, కూరం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# బొల్లారం మున్సిపాలిటీలో ఫైళ్ల బదిలీ ప్రక్రియ పూర్తి

**చందానగర్, డిసెంబర్ 4,(డిడి9 వార్త):**


కొత్తగా ఏర్పడిన బొల్లారం మున్సిపాలిటీ లో ఉన్నటువంటి ఫైల్స్ అన్ని వెరిఫికేషన్ చేసి తీసుకున్నట్టుగా సర్కిల్-21 చందానగర్ డిప్యూటీ కమిషనర్ డి. శశిరేఖ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ అధికార బృందంతో కలిసి మున్సిపాలిటీ కార్యాలయాన్ని సందర్శించి, ఈ సందర్భంగా మున్సిపాలిటీలో ఉన్న అన్ని ఫైళ్లను విభాగాల వారీగా క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన పత్రాలను సంబంధిత అధికారుల నుండి బదిలీ ప్రక్రియలో స్వీకరించడం జరిగినట్లు తెలిపారు





# భద్రాచలం పంచాయతీ పోరులో 'రీల్స్' హడావుడి

- సర్పంచ్ పీఠం కోసం త్రిముఖ పోరు షురూ
- కొత్త పుంతలు తొక్కుతున్న ప్రచార జోరు
- సర్పంచ్ పీఠం కోసం దూకుడు పెంచిన కాంగ్రెస్, బీఆర్ఎస్-బీజేపీ కూటముల హోరాహోరీ ప్రచారం
- సోషల్ మీడియా 'రీల్స్'తో యువతను ఆకర్షిస్తున్న అభ్యర్థులు
- సోషల్ మీడియా రీల్స్‌తో దూసుకుపోతున్న నేతలు
- సోషల్ మీడియాలో హల్చల్
- ఎనిమిదేళ్ల విరామం తర్వాత ఎన్నికలు





**భద్రాచలం, డిసెంబర్ 04 (డిడి9 వార్త)** దాదాపు ఎనిమిది సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీకి ఎన్నికలు జరుగుతుండటంతో స్థానికంగా రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. గతంలో మున్సిపాలిటీపై హైకోర్టులో కేసు ఉన్నందున రాష్ట్రవ్యాప్తంగా స్థానిక ఎన్నికలు జరిగినా ఇక్కడ జరగలేదు. 2013లో ఎన్నికైన పాలకవర్గం పదవీకాలం 2018లోనే ముగిసింది. దాదాపు 8 సంవత్సరాల తరువాత తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో సర్పంచ్ పీఠం కోసం రసవత్తరమైన పంచాయతీ పోరు తెరపైకి వచ్చింది.

## భద్రాద్రిలో త్రిముఖ పోరు షురూ

ఈ క్రమంలో సర్పంచ్ పీఠం కోసం ప్రధానంగా త్రిముఖ పోటీ నెలకొంది. బరిలో కాంగ్రెస్ పార్టీ తరపున పూనెం కృష్ణ దొర, బీఆర్ఎస్, సీపీఎం, జీడీపీ కూటమి అభ్యర్థిగా మానే రామకృష్ణ, బీజేపీ కూటమి అభ్యర్థిగా బి. హరిచంద్ర నాయక్ ఉన్నారు. ఈ ముగ్గురు అభ్యర్థుల మధ్యనే ప్రధాన పోటీ నెలకొని ఉండటంతో ప్రచార పర్వం ఊపందుకుంది. బుధవారం రోజున ఎన్నికల రిటర్నింగ్ అధికారులు అభ్యర్థులకు గుర్తులను కేటాయించారు. కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థికి కత్తెర గుర్తు, బీఆర్ఎస్ కూటమి అభ్యర్థికి లేడీ పర్స్, బీజేపీ కూటమి అభ్యర్థికి ఫుట్‌బాల్ గుర్తును కేటాయించారు.

## రీల్స్ పంథాలో ప్రచారం స్పీడ్

ఎన్నికల ప్రచారానికి తక్కువ సమయం ఉండటంతో, అభ్యర్థులు ఓటర్లను ఆకర్షించేందుకు సరికొత్త వ్యూహాన్ని ఎంచుకున్నారు. నేటి సమాజంలో ప్రజలకు, యువతకు, అన్ని వర్గాల వారికి త్వరితగతిన చేరువయ్యే సాధనమైన సోషల్ మీడియా రీల్స్‌ను తమ ప్రచార వేదికగా మలచుకున్నారు. అభ్యర్థులు తమ సందేశాలను, హామీలను, ఎన్నికల చిహ్నాలను హైలైట్ చేస్తూ రీల్స్‌ను చేయించి, సోషల్ మీడియా వేదికగా ప్రచారం ముమ్మరం చేశారు. ఈ కొత్త ప్రచార పంథాకు అనూహ్య స్పందన లభిస్తోంది. ఒకవైపు రాజకీయ వేడి పెరుగుతుండగా, మరోవైపు రీల్స్ చేసే యువతకు కూడా ఉపాధి లభించింది. ఈ కీలక తరుణంలో భద్రాచలం ప్రజలు ఎవరికి పట్టం కడతారో, ఎనిమిదేళ్ల తర్వాత జరిగే ఈ ఎన్నికల్లో విజయం ఎవరిని వరిస్తుందో అని స్థానిక ప్రజల్లో, రాజకీయ విశ్లేషకులలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. మరో వైపు సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థుల సైతం వారి వారి గెలుపు కోసం ప్రచారంలో దూకుడు పెంచారు. మరోవైపు 20 వార్డు లలో నామినేషన్ వేసిన కాంగ్రెస్, బిఆర్ఎస్ ,సిపిఐ, సిపిఎం , బిజెపి ,టిడిపి , స్వతంత్ర అభ్యర్థులు వార్డులలో తిరుగుతూ తమ అమూల్యమైన గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని ప్రచారం లో దూకుడు పెంచారు. దీంతో భద్రాచల పట్టణంలో ఎన్నికల పండుగ వాతావరణం నెలకొంది.



